ఒక ముస్లిం తన వీలునామా రాసి తనతో ఉంచుకోకుండా మూడు రాత్రులు ఉండడం సముచితం కాదు

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్హుమా) రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి
వసల్లం) ఇలా ప్రవచించగా విన్నారు: "ఒక ముస్లిం తన వీలునామా రాసి తనతో ఉంచుకోకుండా
మూడు రాత్రులు ఉండడం సముచితం కాదు." అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్హుమా)
ఇలా అన్నారు: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా అనడం నేను విన్నప్పటి నుండి, నా వీలునామా నాతో లేకుండా ఒక్క రాత్రి కూడా గడిచిపోలేదు. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఒక ముస్లింకు వీలునామా రాసి ఇవ్వడానికి ఏవైనా హక్కులు లేదా ఆస్తులు ఉంటే, అది చిన్నదైనా సరే, తన వీలునామా రాసి సిద్ధంగా ఉంచుకోకుండా మూడు రాత్రులు గడపరాదని ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలియజేశారు. అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రదిఅల్లాహు అన్హుమా ఇలా అన్నారు: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అలా చెప్పగా విన్నప్పటి నుండి, నా వీలునామా నా వద్ద సిద్ధంగా లేకుండా నేను ఒక్క రాత్రి కూడా గడపలేదు.

http://sunnah.global/hadeeth/te/show/5831